# ఐఐటీ హైదరాబాద్ స్టార్టప్‌కు 25 లక్షల రివార్డు




*సంగారెడ్డి, నమస్తే తెలంగాణ: ఇండియన్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ-హైదరాబాద్ (ఐఐటీ-హెచ్)కు చెందిన స్టార్టప్ రూ.25 లక్షలను గెలుచుకున్నది. ఇండియా ఇన్నోవేషన్ గ్రోత్ ప్రోగ్రాం (ఐఐజీపీ) 2.0 నిర్వహించిన ఓపెన్ ఇన్నోవేషన్ చాలెంజ్ 2019లో తమ ఇంక్యుబేటెడ్ స్టార్టప్ బీఏబుల్ ఈ ఘనతను సాధించినట్లు సోమవారం ఐఐటీ- హెచ్ ఓ ప్రకటనలో తెలియజేసింది. ఈ నెల 17న న్యూఢిల్లీలో ఐఐజీపీ నిర్వహించిన కార్యక్రమంలో బీఏబుల్‌కు రూ.25 లక్షల రివార్డును ప్రదానం చేశారు. ఐఐటీ- హెచ్‌లోని సెంటర్ ఫర్ హెల్త్‌కేర్ ఎంటర్‌ప్రెన్యూర్‌షిప్ (సీఎఫ్ హెచ్‌ఈ) మొదటి బ్యాచ్ ప్రారంభించినదే ఈ బీఏబుల్ స్టార్టప్. పక్షవాతం రోగుల పునరావాసం కోసం అభివృద్ధి చేసిన ఒక ప్రత్యామ్నాయమే ఇది. కాగా, ఐఐజీపీ 2.0 నిర్వహించిన ఈ ఓపెన్ ఇన్నోవేషన్ చాలెంజ్ -2019కి దేశవ్యాప్తంగా మొత్తం 1,600లకుపైగా దరఖాస్తులు అందాయి. అందులో కొన్ని అత్యుత్తమ స్టార్టప్‌లు మాత్రమే రివార్డును గెలుచుకోగా, వాటిలో బీఏబుల్ కూడా ఉన్నది.*

*Source: Namasthe Telangana*
*Date: 22/07/2019*